# డెస్టినీ!

మాధురి నవీన్‌లది లవ్‌మ్యారేజ్! ఇద్దరూ ఐ.ఎ.స్. లే! కన్నవారికి చెప్పకుండా ట్రైనింగ్‌లో వుండగానే దేవాలయంలో దండలు మార్చుకుని రిజిస్ట్రార్ ఆఫీసులో అధికారికంగ వివాహమైనట్టు రిజిస్టర్‌లో సంతకాలు చేసి సర్టిఫికేట్ పొందారు.

లక్కీగా ఇద్దరికీ పోస్టింగ్ ఆర్డర్స్ నేటివ్ స్టేట్‌లోనే వచ్చినయ్! కానీ ఇరివురి వర్కింగ్ ప్లేసులకు మధ్య దూరం నూట యాభై కిలోమీటర్లు!

నోవర్రీ! వారానికోసారి ఇద్దరూ కల్సుకోవటానికి రెండు ప్రదేశాలూ అందుబాటులోనే వున్నందుకు తృప్తిపడ్డారు. ఆఫ్టాల్ టు అండ్ హాఫ్ అవర్స్ ప్రయాణం. పెద్ద దూరమే కాదు. రాకపోకలకు ఎలాంటి ప్రతిబంధకాలు పెద్దగావుండవ్!

మాధురిది కాస్తంత దుడుకు స్వభావం మనిషిలో తొందరపాటూ ఎక్కువే! మనిషిలో తొందరపాటూ ఎక్కువే! ఫిమేల్ డామినేషన్! ముందు వెనుక ఆలోచించకుండా తొందరపడి నిర్ణయాలు తీసుకుంటుంది. చిన్ననాటి నుంచి తనమాటకు ఇంట్లో ఎదురులేదు. ఒక్కగానొక్క సంతానం కావటాన అతిగారాబంగ పెరిగింది. మమ్మీ డాడీలు మాధురిని 'పెంకిపిల్ల' అని ముద్దుగా పిలుస్తూంటారు. మనిషి బ్యూటీక్వీన్ కాకపోయినా చూడటానికి ఫెయిర్‌గానే వుంటుంది. డాడీ బిగ్ బిజినెస్ మ్యాగ్నెట్! నెలకు ఇరవై తొమ్మిది రోజులు దేశాలు తిరుగుతూంటాడు. చదువులో జమ్! డాషింగ్ అండ్ డైనమిక్ లేడీ మాధురి. ఆమె నిర్ణయాలను డాడీ ఎన్నడూ కాదన్లేదు. ఆకారణంగానే హరిజనుడైన నవీన్‌ను లవ్వాడి సడన్‌గ మ్యారేజ్ చేసుకోను సాహసించి తొందరపడింది.

తన ప్రేమ వివాహం గురించి వన్‌ఫైన్ డే పేరెంట్స్‌తో చెప్పింది! డాడీ సైలెంట్ అయినా... మమ్మీ మాత్రం సిరియస్సైంది. నోటికొచ్చినట్టు తిట్టేసింది. కులాంతర వివాహం చేసుకున్నందుకు కన్న కూతిరిపై నిరసన ప్రకటించి రెండురోజులు మాధురితో మాట్లాడనేలేదు. సడన్‌గ ఒకరోజున లైఫ్ పార్ట్నర్ నవీన్‌ను ఇంటికి తీసుకొచ్చి పేరెంట్స్‌కు పరిచయం చేసింది.

హలో హౌడూయూడూ... అని తండ్రి ఫార్మల్ పలకరింపుకు నవీన్ నొచ్చుకోలేదు. కులం తక్కువ వాడైనా (మాధురి పేరెంట్స్ దృష్టిలో) సంస్కారవంతుడు పైపెచ్చు జాయింట్ కలెక్టర్ కావటాన పరిస్థితులకు అనుగుణంగ ప్రవర్తించి సరిపెట్టుకున్నాడు.

మాధురి మమ్మీ మాత్రం అల్లుడిని చూచి నొసలు చిట్టించింది. ఆరడుగుల ఎత్తు... కర్లీ హెయిర్.... పెదాలపై తణికిసలాడే చిరునవ్వు చూస్తూ నవీన్ ఫార్వర్డ్ క్లాస్ అబ్బాయిలాగే అన్పించాడామెకు. హరిజనుడని మాధురి చెప్పినప్పుడు నివ్వెరపోయి ముక్కున వేలేసుకుంది.

నవీన్ ఇంట్లో వున్న అర్ధగంటసేపూ మాధురి పేరెంట్ ఏదో అనీజీనెస్ ఫీలవటం మాధురి నవీన్లు గమనించలేకపోలేదు.

స్నాక్స్... చాయ్ పుచ్చుకుని నవదంపతులు 'బై' చెప్పి బైటికి నడిచి కారెక్కారు.

X X X

నవీన్ చాలా తెలివైనవాడు. మహా ఓర్పుమంతుడు! గ్రామంలో తండ్రి ఇప్పటికీ కులవృత్తి చేస్తున్నా తాను ఏమాత్రం ఫీలవడు. మెరిట్ కేండిడేట్ అవటాన స్కాలర్షిప్స్ సహాయంతో పి.జి. చేశాడు.

ఎప్పటికైనా తాను కలెక్టర్ కావాలనేది అతని డ్రీమ్!... కృషి... పట్టుదలతో పాటు రిజర్వుడు కోటాలో ఐ.ఎ.ఎస్. సెలక్షనొచ్చినందుకు గర్వపడకుండా ఆశయం నెరవేరినందుకు హేపీ ఫీలైనాడు!

నవీన్ మోస్ట్ లక్కీయస్ట్ పర్సన్ ! మనిషిలో ఒక్క చెడు అలవాటు లేదు. మంచి స్పోర్ట్స్మెన్. చదువుకునే రోజుల్లోనే... వాలిబాల్... క్రికెట్ ఆటల్లో తన ప్రావీణ్యాత నిరూపించుకుని కప్పులు మెడల్స్ సాధించాడు.

నవీన్ నాన్వెజ్ తినడు! కేవలం ఎగ్గేరియన్! నీతి న్యాయానికి పెద్దపీటవేసే మనస్తత్వం అతనిది! నిగర్వి! ఎలాంటి వారితోనైనా ఇట్టే కలిసిపోతాడు!

ప్రేమించి పెళ్లి చేసుకున్నా... భార్యాభర్తలిరువురివి భిన్న ధృవాలు!. ప్రతి విషయంలోనూ నవీనే ఎడ్జెస్టై వ్యవహరిస్తూండటం అతనిలోవున్న గ్రేట్నెస్!

పండగలకు పబ్బాలకు మాధురి పేరెంట్స్ కూతుర్ని అల్లుడ్ని పిలవటంగానీ... మర్యాదలకు గానీ దూరంగానే వంటూ వచ్చారు.

అదేమని మాధురి ఫోన్లో తల్లిని నిలదీస్తే కులం గోత్రం లేని వాడిని ఎంత అల్లుడైతే మాత్రం ఇంటికి పిల్చి మన సరసన కూర్చోబెట్టి విస్తరివేస్తామా ఏమిటి?- రావాలన్పిస్తే నువ్వొక్కదనివే ఎప్పుడైనా రావచ్చు! అంతేగాని నీ మొగుడ్ని వెంటబెట్టుకు రాకు. తీరా వచ్చాక అతనితో మాట్లాడటంలేదని మర్యాదలు జరగటం లేదని నువ్వు సణిగితే ప్రయోజనం వుండదు. అర్థమైందా అంటూ కటువుగా మాట్లాడి ఫోన్ కట్చేసిన తల్లి మనస్తత్వానికి బాధపడింది.

'అదిప్పుడు ఐ.ఎ.స్. ఆఫీసరే! అల్లుడు గారిదీ సమాన హెూదా... వాళ్ల మనసు నొప్పించటం మంచిది కాదన్పిస్తోంది...' భార్యకు నచ్చచెప్పబోయాడు.

భార్య ససేమిరా అనటంతో ఇద్దరి నోళ్లు మూతపడినయ్!.

ఒక్కగానొక్క కూతురు... కోట్ల ఆస్తికి వారసురాలు చెప్పకుండా పెళ్లి చేసుకున్నందుకు తల్లి ఆశాలత గుండె మండుతోంది. ఇలాంటి ఛండాలపని చేయటానికి దానికి మనసెలా వప్పిందో? - ఆచారం సాంప్రదాయం గల కుటుంబంలోకి ఇలాంటి మనిషి అల్లుడుగా కాలు పెట్టటం తన ఆలోచన్లకు విరుద్ధంగ తోచింది.

'ఇదిగోచూడూ' మనకా ఒక్కఆనొక్క బిడ్డ! తప్పో వప్పో జరిగిపోయింది. ఇప్పుడు వంకపెట్టటం దేనికి చెప్పు. పుట్టింల్లో పిల్లదాని అచ్చట ముచ్చట తీరద్దా! కన్నవారిమై వుండి దానితో సహకరించి ఆప్యాయతానురాగాలను పంచుకోకపోతే ఎట్లా! అదెంత ఫీలవుతుందో... మనసిక వేదనకు గురవుతుందో ఆలోచించు ఆశా...'

'మీరనేవన్నీ నాకు తెలుసు! అయినా నా మనస్సు అంగీకరించటంలేదు. చెప్పులు కుట్టుకునే వాడి కొడుకు మన అల్లుడు కావటమేమిటండీ... విడ్డూరంకాకుంటే? - ఇదేమైనా సినీమానా? కాదే?... జీవితం! వాస్తవంలో ఇలాంటి విషయాలు మింగుడుపడవ్...'

'చూడు... రోజులకు అనుగుణంగ మనమూ మారకపోతే బ్రతుకంతా అపేక్షలకు దూరమై అపార్థాలతో అతలాకుతలమైపోతుంది! కులం సంగతి కాస్సేపు పక్కనపెడితే... నవీన్ అమ్మాయి కంటే తక్కువైన వాడేంకాదు. అతనూ జాయింట్ కలక్టర్ చేస్తున్న ఐ.ఏ.ఎస్. అధికారి! విద్యావంతుడు అల్లుడు మంచివాడిలా అవుపిస్తున్నాడే....'

'మీరు మాట్లాడకండి! అల్లుంటారేంటి వంటిన తేళ్లు జర్రులు పాకినట్టన్పిస్తోంది

తెలుసా'

మీకు ఇష్టమైతే అల్లుడు..గిల్లుడు అని పిల్చుకోండి నా చెవులకు విన్పించకుండా - హరిజనుడిని అల్లుడని పిలవటానికి నాకు నోరు రావటం లేదు. సరికదా మనస్కరించి చావటం లేదు...'

'చూడు ఆశా! మనకు వయస్సుడిగిన తర్వాత మనలను ఆదుకోవలసిన వారు వాళ్లేనాయ్ఘ - ఇప్పుడు పనికిరాని అనుబంధాలు... బంధాలు అప్పుడెలా పనికొస్తయ్...'

'చూడండీ ! నేను చచ్చినా వాళ్ల పంచ చేరను. ఏ వృద్ధాశ్రమానికో డొనేషన్ పారేసి హాయిగా ఎ.సి. గదిలో శేష జీవితాన్ని గడిపేస్తాను. నేను మీలా అవకాశవాదిని కాను!... ఏ ఎండకా గొడుగు పట్టలేను...' కట్టెవిరిచి పొయ్యిలో పెట్టినట్టు కరాఖండిగా చెప్పేసింది ఆశాలత.

X X X

ఆరోజు ఆదివారం కావటాన ఓసారి వెళ్లి కొడుకు కోడలును చూచి దావాలన్పించింది ఏ సోబుకు! పెళ్లాంపిల్లలతో కలిసి వెళ్దామనుకున్న తన ఆలోచన కలిసిరాకపోవటాన వంటరిగానే బయల్దేరాడు.

ఆరు గంటలు బస్సులో ప్రయాణం చేసి నవీన్ బంగళాకు చేరుకున్నాడు.

తండ్రిని గుమ్మంలో చూడగానే ఆఫీసు ఫైళ్లు చూచుకుంటున్న వాడల్లా లేచి ఎదురెళ్లి ఆప్యాయంగ స్వాగతించాడు నవీన్.

'ఎలావున్నావ్ నాన్నా! అమ్మ బావుందా? తమ్ముడు చెల్లెలు ఎలా వున్నారు?-' కుశలమడిగాడు.

పెళ్లి చేసుకున్నావన్న మాటేగానీ నువ్వు నీ పెళ్లాం మనూరు రాకనేపోతిరి. కోడలు ఏదిరా?...' చుట్టూ చూస్తూ కన్పించకపోవటంతో ప్రశ్నించాడు.

'మాధురికి మరో చోట వుద్యోగం నాన్నా!... ప్రతి ఆదివారం ఆమె ఇక్కడికి రావటంగాని నేను మాధురి వద్దకు వెళ్లటంగానీ జరుగుతోంది... ఈరోజు తను ఇక్కడికి రావాలి!... మరో గంటలో వచ్చేస్తుంది. నీ కోడలిని కూడా చూద్దువులే...' అన్చెప్పిన వాడల్లా కుక్‌ను కేకేసి ముగ్గురికి వంట ఏర్పాటు చేయమన్నాడు నవీన్.

'ఒరే అబ్బీ!... మీరిద్దరూ ఒకసారి మనవూరు రండ్రా!... మీయమ్మ కోడల్ని చూడాలని నాతో లక్షసార్లయినా చెప్పివుంటుంది.'

'పోనీ... నీతోపాటు అమ్మను వెంట తీసుకురావలసింది...'

'అందరం బయల్దేరదామనే అనుకున్నాం కానీ రానుపోను చార్జీలకు బోలెడవుతుంది. అంత నాకాడ లేకపోవటాన వంటరిగానే వచ్చాను!... నిన్ను చూశాను. నాకడుపు నిండింది!. దొరబాబులావున్నావుదా... నాదిష్టే తగిలేట్టుంఇ...' తన్మయత్వంతో మాట్లాడేడు ఏసోబు.

'డబ్బుకోసం మీరెలాంటి ఇబ్బందీ పడద్దు! ఇక నుండి మీకు సరిపడా డబ్బు నెలనెలా పంపుతుంటాను.! అవునూ... నువ్వా వృత్తి మానేసి అందరూ ఇక్కడకొచ్చి నాతోనే వుండచ్చుగా...

ఇకపై మిమ్మల్ని ఆ పల్లెలో వుండనీయను...'

'సర్లేరా! నీ మాటలకేంలే!... ఎక్కడ వుండవలసిన వాళ్లం అక్కడ వుంటేనే మంచిది! - మేమంతా ఇక్కడకొచ్చి నీతో వుంటే... మావాసన అలవాట్లు తిండియవ్వారం లాంటివి కోడలుకు నచ్చలేదనుకో... మనస్పర్ధలు... తగాదాలేకదా?- పైగా ఆ అమ్మాయేమో బాపనోళ్ల పిల్లయిపోయె!... మేం మీకు దూరంగుంటేనే అందరికీ బాగుంటుంది!

తండ్రి జవాడుతో నవీన్ ఏకీభవించలేకపోయాడు. కన్నవారు తనతో వుండలేకపోతున్నారనే అసంతృప్తి మనసును బాధిస్తోంది.

'అదినరేరా అబ్బీ! నీ తమ్ముడేమో బి.ఏ. పాసై ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూవున్నాడు. వాడికేదైనా వుద్యోగం చూచిపెడదూ?- నీ చెల్లెలేమో టెన్త్ మడికి తనకంటే వయసు తక్కువ ఆడపిల్లలతో తొక్కుడుబిళ్ల... చమ్మ చక్క ఉప్పలకప్ప ఆటలాడుతూ పొద్దుపుచ్చుతోంది. దాన్నో అయ్య చేతిలో పెట్టగల తాహతు నాకు లేకపోయె! మంచి కుర్రాడిని చూచి దాని పెళ్లి నువ్వే చెయ్యాల! తమ్ముడు చెల్లెల బాధ్యత నీదేరా నాయనా!- నాకా వయసైపోయింది. కట్టపడే ఓపిక సన్నగిల్లుతోంది. దూరంగవున్నా మా అందరి మంచి నీ భుజాల మీదే వుంది!...

'నీక్కొంచెం టైమివ్వు నాన్నా... అన్నీ చక్కదిద్దుతాను...'

'నా బాబే... నా కొండే!... నువ్వు శానామంచోడివి. నీవంటి గుణవంతుణ్ని ఆ దేవుడు నాకు బిడ్డగా ప్రసాదించటం ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో?...

ఇంతలో మాధురి బంగళాలోకి అడుగుపెట్టింది. వస్తూనే నవీన్ పక్కనే కూర్చున్న ముసలాయనను చూచి నొసలు చిట్లించింది.

'కమాన్ డియర్... లేటైనట్టుంది రావటం... '

'ఎర్లీగానే స్టార్ట్ అయినా దారిలో ట్రాఫిక్ జామ్. లారీ యాక్సిడెంట్! కేప్ప్రైజ్...' సింగల్ సోఫాలో కూర్చుంది.

కుక్‌ను కేకేసి స్ట్రాంగ్ టీ తెమ్మన్నాడు.

'వాట్ ఎబౌట్ యూ?-' ప్రశ్నించింది.

'ఇంతకుముందే తాగాను. బైదిబై... మీట్ మై డాడీ, ఈయనా ఓ గంటైంది వచ్చి! నాన్నా... ఈమే మీ కోడలు మాధురి...'

అప్రయత్నంగ లేచి నిలబడి చేతులు జోడించాడు ఏసోబు.

'కూర్చో నాన్నా.. మాధురి మీ కోడలు... వూళ్లో వాళ్లకి ఆఫీసరు గానీ నీక్కాదు...'

భర్త సమాధానం విన్న మాధురి నవ్వీ నవ్వనట్టు నవ్వింది.

X X X

నాలుగు రోజులు సెలవు పెట్టి పుట్టింట్లో గడిపొద్దామని పెట్టేబేడే సర్దుకుని బయల్దేరింది. తాను వెళ్తున్న విషయం నవీన్‌కు చెప్పలేదు. అతడిని తనతో రమ్మనటానికి మనస్కరించలేదు. తీరా ఇద్దరూ వెడితే మమ్మీ డాడీ నవీన్‌తో ఎడముఖం పెడమొహం ! నవీన్ హర్ట్ అవుతాడు. భర్త అత్తవారింట అవమాన పడటం మాధురికి బొత్తిగా ఇష్టంలేదు.

వెళ్లిన మొదటిరోజే మమ్మీ డాడీతో ఆర్గ్యుమెంట్స్! వాళ్ల ధోరణి తనకు బొత్తిగ నచ్చలేదు. అమ్మది మరీ చాదస్తం. వఠిపెడసరం మనిషి!. ఎప్పుడూ ఇంతే! ఆమె మారదు. ఎదుటివారు బాధపడతారనే భావనకూడా లేదు మమ్మీలో!

ఇక అమ్మగారింట్లో వుండాలన్పించలేదు. ఎట్లాగూ తీవులో వుంది కదాని నవీన్ దగ్గరకు బయల్దేరింది.

మాధురిని చూచి 'వాట్ ఏ ప్లజెంట్ సర్‌ప్రైజ్ డియర్? నీ మఖం చూస్తుంటే 'మీ వాళ్లింటి నుంచి వస్తన్నట్టుంది?' అడిగగాడు.

కాఫీ తాగుతూ తలాడించింది.

'నాకు తెల్సు! నెనెంత చెప్పినా నా మాట వినవు కదా?- వెళ్లావ్... ముఖం ముడచుకు తిరిగొచ్చావ్. నేనసలు మీ పేరెంట్స్‌కు నచ్చలేదోయ్... జాయింట్ కలక్టర్‌గా వెళ్లిన దానివి బిళ్ల జవానులా తిరిగొచ్చావ్...'

నవీన్ మాటలు పుండుమీద కారం చల్లినట్టన్పించినయ్.

'నువ్ మాట్లాడకు! నీవల్లే ప్రాబ్లమ్స్!- నా వాళ్లకు నువ్ నచ్చవు- నాకేమో మీవాళు నచ్చరు. కాబట్టి ఈ సమస్యలు జీవితాంతం వేధించి బాధిస్తునే వుంటయ్యన్పిస్తోంది'

మాటల్లో అసహనం తొంగి చూచింది. 'మన మ్యారేజ్ మా పేరెంట్స్‌ను నాకు దూరం చేస్తుందని వూహించలేకపోయాను. ఐడిడ్ మిస్టేక్...' మళ్లీ మాధురే మాట్లాడింది.

'డోన్ట్ బి సిల్లీ! మనం జీవితం మన ఆలోచనవి! మన ఇష్టా ఇష్టాలతో నిర్ణయాలతో పేరెంట్స్ ఏకీభవించకపోయినా పర్వాలేదు. కానీ మన నిర్ణయాలను మనమే కించపరచుకోకూడదు.

'నీదగ్గరున్నా మెంటల్పీఈస్‌లేదు. ఐ వాంట్ టుబి ఎలోన్... నేవెడుతున్నాను...' వెంటనే బయల్దేరింది మాధురి.

'నీకు తొందరపాటెక్కువ! రెండు రోజులు వుండిపోరాదూ?..'

'నువ్వాఫీసుకెడితే నాకు బోర్‌కొడుతుంది. అందుకే వెడుతున్నాను. వీలుంటే నెక్స్ట్ సండే నా దగ్గరకొచ్చెయ్...' అనిచెప్పి నవీన్ జీపులో బస్టాండ్‌కు బయల్దేరింది.

X X X

రానురాను మాధురి నవీన్‌ల మధ్య దూరం పెరుగుతోంది. అవగాహనాలోపం శృతిమించుతోంది.

మాధురి ఆలోచనలు పెడతోవపడుతున్నాయని కర్ణాకర్ణిగవింటూ వచ్చాడు నవీన్.

'చూడు మాధురి... మనం ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లం రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తవలసిన అవసరంలేదు. మన డెసిషన్లు మనవీ. నువ్వు తప్పుదోవన నడిస్తే నష్టపోతావ్!

అప్పుడు నిన్నెవరూ కాపాడలేరు బీ హానెస్ట్ కరప్ట్ రాస్కెల్స్ విధానాలకు దూరంగవుండు...' ఒకరోజు నవీన్ క్లాస్ పీకాడు.

'నవీన్! ప్లీజ్ బీ ఇన్ యువర్ లిమిట్స్! నీ హితబోధలు నాకక్కరలేదు. నా నిర్ణయాలు నేను తీసుకోగలను... ఐ కెన్ హేండిల్ ఎనీ టఫ్ మేటర్. నువ్వేం ఎడ్వైజ్ చెయ్యక్కర్లేదు...' ప్రేమించిన మొగుడ్ని ఒక వేస్ట్ వెంట్రుకను తీసిపారేసినట్లు మాట్లాడింది.

X X X

నవీన్ కాడ్నాప్‌కు గురైనాడు!

ఈ వార్త టి.వీలు... పత్రికలు ఘోషించినయ్. ప్రభుత్వం ఎలర్టైంది. నవీన్ జాడ తెల్సుకోదగింది. ఐ.ఎ.ఎస్. కేడర్ హరిజన అధికారిని నక్సలైట్స్ కిడ్నాప్ చేయటం అటు ప్రభుత్వం ఇటు జాతి సంఘాలు జీర్ణించుకోలేకపోతున్నయ్.

మధ్యవర్తులద్వారా జరిపిన చర్చలు విఫలమైనయ్! మాధురిలో కంగారు భయం చోటుచేసుకున్నయ్. పైగా మూడు నెలల గర్భిణి.

చేస్తున్న ఉద్యోగంపట్ల మనసులగ్నం కానందున లాంగ్ లీవ్‌లో పుట్టింటికొచ్చింది. అనూహ్యమైన దుర్ఘటన జరిగిన కారణాన భర్తను పోగొట్టుకున్నందుకు విల్లాడిపోతున్న మాధురిని చూస్తూ తల్లితండ్రి తల్లడిల్లిపోయారు. ఓదార్పు ఆమెకు మనశ్శాంతి ఇవ్వలేకపోయింది.

భర్త చనిపోయాక కూతురు డెలివరీ అయి పల్లనో పిలవాడినో కంటే... ఆ బిడ్డను కూతురే పెంచుతుందా లేక నవీన్ తల్లి తండ్రులకు ఇచ్చేయటమా అనే మీమాంసలోపడ్డారు మాధురి పేరెంట్స్. తాము ఇంట్లో పుట్టబోయే బిడ్డ పెరగటానికి వీల్లేదని కులం గోత్రం లేని వెదవకు పుట్టబోయే వాడి బిడ్డని తాను తాకనైనా తాకనంటూ మాధురి తల్లి శపథం చేసింది.

అసలే భర్తపోయి కూతురు ఒకవైపు బాధపడుతుంటే... ఇప్పుడే ఈ విషయం గురించి ముచ్చటించుకోవటం అనవసరమని కాలమే ఈ సమస్యకు పరిష్కారమంటూ భార్యకు నచ్చచెప్పాడు.

నక్సలైట్ల అమానుష... కిరాతక చర్యకు ప్రభుత్వం తీవ్రంగ శండించిది. ట్రేస్ కాబడిన నవీన్ భౌతికకాయాన్ని తీసుకువాచ్చాక... దాన్ని పోస్ట్ మార్టమ్ అయిన తర్వాత ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు జరిగినయ్!

కొడుకు మరణవార్త విన్న ఏసోబు సకుటుంబంగ ఆఖరిచూపు అయినా దక్కుతుందేమోని ఆశతో పరుగెత్తుకొచ్చిన ప్రయోజనం లేకపోయినందుకు కుటుంబసభ్యులంతా కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఈవిధంగ మాధురిని విధి పరిహసించింది!

---సమాప్తం---